

సి. ఆనందారామం

ఒక గ్రామంలో ఒక వేశ్య ఉండేది. ఆమె ఇంటికి ఎదురుగానే ఒక సన్యాసి తప జపాలు కొనసాగించుకునే వాడు. వేశ్య ఇంటికి విటులు వచ్చినప్పుడల్లా సన్యాసి మనసు అసహనంతో రగిలిపోయేది. "పాపాత్మురాలా! నువ్వు రౌరవాది మహానరకాలు అనుభవిస్తావు" అని నిందించేవాడు. వేశ్య కుమిలి పోతూనే బతుకు తెరువు కోసం తన వృత్తి కొనసాగించేది. సన్యాసి దృష్టి ఎప్పుడూ వేశ్య ఇంటికి వచ్చే విటుల మీదనే! ఒక్కొక్క విటుడు వచ్చినప్పుడల్లా ఒక్కొక్క రాయి పక్కన పెట్టేవాడు. కొన్నాళ్ళకు ఆ రాళ్ళగుట్ట పెరిగి పర్వతమయింది. సన్యాసి వేశ్యని పిలిచి—"చూశావా? ఇది నీ పాపపు గుట్ట! ఇప్పటికైనా సవ్యంగా బతుకు!" అన్నాడు, చీదరగా. ఆ గుట్టని చూసి వేశ్య గజగజ వణికింది.

ఆ రాత్రి భగవంతుడి ముందు చేతులు జోడించి ప్రార్థించింది—"ప్రభూ! ఈ బతుకు భారాన్ని నే మోయలేను. నన్ను తీసుకుపో!"

వేశ్య మరణించింది. అదే రాత్రి సన్యాసికూడా మరణించాడు.

దేవభటులు వేశ్య ఆత్మని స్వర్గానికి తీసుకుపోతూంటే, సన్యాసి ఆత్మని యమభటులు నరకానికి తీసుకుపోసాగారు.

"ఏమిటీ అన్యాయం? జీవితమంతా జపతపాలతో గడిపిన నన్ను నరకానికా? పాపకూపంలో మునిగిన దాన్ని స్వర్గానికా?" సన్యాసి అడిగాడు దేవభటులని. వాళ్ళు ఇలా చెప్పారు—"నువ్వు శరీరంతో జపతపాలు చేసినా, మనసుతో ఎప్పుడూ వేశ్య గురించే ఆలోచించావు. వేశ్య విధిలేక విటులను ఆహ్వానించినా, మనసులో ఆ జీవితానికి కుమిలిపోతూ ముక్తి కోసం భగవంతుణ్ణి ప్రార్థించింది. అందు చేత ఆమె ఆత్మ స్వర్గానికి పోతూంది. నువ్వు శరీరంతో ఏ పాపమూ చెయ్యలేదు కనక, నీ శరీరానికి ఎంత వైభవంగా అంత్యక్రియలు జరుగుతున్నాయో చూసుకో! నీ ఆత్మ మాత్రం నరకానికే!"

—రామకృష్ణ పరమహంస నీతికథావళి

• • •

పక్షస్థలం మీది సిరినీ, శిరస్సు పైన సర్పరాజు భయంకర విస్ఫురిత ఫూత్కారాలనూ ఏక కాలంలో ఒకే విధంగా పరిగ్రహిస్తున్న నారాయణుడు ఆశ్చర్యంగా తలెత్తి చూశాడు. చేతులు కట్టుకుని ఎదుట నిలబడి ఉన్నాడు నారదుడు.

నారాయణుడి ఆశ్చర్యం నారదుడి రాకకి కాదు. నారద—నారాయణుల అనుబంధం అద్యంతాలు లేనిది. అయితే, నారదుడి రాకకి ముందుగా మహతీ నినాదం వినిపిస్తుంది. తరవాతే నారదుడు కనిపిస్తాడు. ఈ సారి మహతీ నినాదం వినిపించ లేదు.

అశాంతిలో, చంచలమైన చూపులతో దారి తప్పిన చిన్న పిల్లాడిలా ఉన్న నారదుణ్ణి చూడగానే విషయం అర్థమయి పోయింది నారాయణుడికి.

"మళ్ళీ మహతిని పోగొట్టుకున్నావా?"

అవునన్నట్టుగా తల వూపాడు నారదుడు.

నవ్వాడు నారాయణుడు. "అయితే, మళ్ళీ లోక సంచారానికి బయలుదేరా వన్నమాట."

"యుగయుగాలుగా ఇదే నా తప్పయి పోయింది. ఎంతో అన్వేషణతో, ఎన్నో ఒడిదుడుకుల నెదుర్కొని ఎన్నెన్నో ఆటంకాలను అధిగమించి మహతిని సాధించుకుంటాను. ఎప్పుడో, ఎలాగో అది నా చెయ్యి జారి పోతుంది. ఎక్కడో నినదిస్తుంది. ఆ నాదాన్ని వెతుక్కుంటూ లోకాలన్నీ తిరుగుతాను. దేశాన్ని గాలిస్తాను. రాళ్ళన్నీ గమనిస్తాను. మనుష్యులతో మనసు కలుపుతాను. ఏదో ఒక రూపంలో నినదిస్తున్న నా మహతీ నాదాన్ని అందుకోవటానికి ప్రయత్నిస్తాను."

ఆదరంతో చూశాడు నారాయణుడు.

"ఇదే నీకూ, మిగిలిన వాళ్ళకీ తేడా! వాళ్ళలో ఎవరికీ మహతిమీదా, మహతీనాదం మీదా ధ్యాస లేదు. దానిని పొందాలనే తపన లేదు. దాని కోసం అన్వేషణ లేదు. వాళ్ళు యజ్ఞ యాగాలు చేసుకుంటూ జపతపాలతో ఆశ్రమాలలో గడుపుతారు. నువ్వు మహతిని పొందుతూ, పోగొట్టుకుంటూ, వెతుక్కుంటూ ప్రజల మధ్య ఉంటావు."

"వెళ్ళటానికి అనుజ్ఞ ఇవ్వండి. మహతి లేకుంటే నారదుడు ఉండడు."

"నే మన్నానుగా! నన్ను వ్యాఖ్యానిస్తూ, ఇక్కడే ఉండి పోరాదూ!"

ఇబ్బందిగా కదిలాడు నారదుడు.

విజ్ఞానకాంతులు వెదజల్లే అతడి కళ్ళు అశాంతితో చంచలించాయి.

"నువ్వు గొప్ప సాధకుడివి. కాదన లేను. కొన్ని మహత్తు లున్నాయి నీ దగ్గర. కానీ, మహత్తులే నా మహతి కాదు. మహతీ నినాదంలో నిన్ను గురించిన వ్యాఖ్యానంకూడా ఉండొచ్చు. కానీ, అదే మహతీ నినాదం కాదు. నన్ను వెళ్ళనివ్వు."

"నా అనుమతి దేనికి?"

"మనది మనసుకీ, శరీరానికీ ఉన్న లాంటి సంబంధం. మనసు సహకారం లేకుండా శరీరం ఏమీ సాధించ లేదు. అనుమతి ఇవ్వు."

"ఈ తపన తలెత్తిన తరవాత ఎవరూ ఆపలేరు. వెళ్ళిరా! మహతీ నినాదం మూగబోదు. వినిపిస్తూనే ఉంటుంది. అన్వేషించి అందుకో!"

నారదుడు బయలుదేరాడు. జీవ నదీ తీరాన ఆగాడు. అతడి మొదటి మజిలీ ఎప్పుడూ అదే! సృష్ట్యాదినుండీ యుగయుగాలుగా సజీవంగా ప్రవహిస్తోంది అది. యుగధర్మాన్ని బట్టి నీటిరంగు మారుతుంటుంది. రుచిలోకూడా భేదం కనిపిస్తుంది కానీ, ప్రవాహం మాత్రం మారదు. ఇంకిపోదు. ఆగిపోదు. నిలిచిపోదు. ఒక చోట ప్రళయ ఘోష! మరొక చోట ప్రళయ రవళి! ఒక చోట మృత్యువు పొందిన మడి! మరొకచోట విచ్చిన వేయి రేకుం

'జీవనదీ నాదంలో చిక్కుకుపోయి వినిపిస్తోంది మహతీ నాదం. తన మహతిని అన్వేషించుకొంటూ బయలుదేరిన నారదుడికి సంఘ బహిష్కృత సురభిళ తారసపడింది. జుట్టు విరబోసుకొన్న పాశ్చాత్య మహిళ-విస్కీ గ్లాసు, మాక్సీ. తలవెనుక కాంతిమండలం. కాంతి మండలంలో స్పష్టాస్పష్టంగా వీణ-ఓంకారం.

II

పసిడి పద్మం! ఒక చోట హోరున ఒడ్డును ఢీకొనే కార్కశ్యం! మరోచోట గట్టును ఒరుసుకుంటూ పోయే ఒయ్యారాల గలగలలు! అన్నీ కలిపిన, ఎన్నో తెలిసిన జీవనది!

ఆ నదిమీద ప్రయాణీకులను అవతలి గట్టుకు చేర్చటానికి ఒకరి తరవాత ఒకరుగా కర్ణధారులు వచ్చారు. ఒక క్రీస్తు! ఒక బుద్ధుడు! ఒక శంకరుడు! ఒక రామానుజుడు!

ఎందరెందరో ఆ నదిమీద పడవలో ప్రయాణం చేశారు. ప్రతి ఒక్కరూ తమ కోరికలు, తమ ఆశలు తమ సమస్యలు, వీటిలో అల్లాడిన వారే కాని, జీవనదీ నాదానికి మనసొగ్గిన వారు లేరు. అర్జునుడు కొంత విన్నాడు, కృష్ణుడి సారథ్యంలో! ధర్మాధర్మ సంఘర్షణలో నదిలో మునిగిపోయి నిర్జీవం కాదలిచిన వాడు, అంతరంగం పలికే స్వధర్మం అందుకున్నాడు. జీవన రణరంగంలో కార్య దీక్షకు కంకణం కట్టుకున్నాడు.

వినాలనే తమకంతో, తన నావను నదిమీద తిప్పుతూ ప్రయాణీకులను నది దాటిస్తూ ఉంటాడు. అతడికి ఒక పేరంటూ లేదు.

"రామా!" అన్నా, "కృష్ణా" అన్నా "ఒయ్" అంటాడు.

"యెహోవా!" అంటే, "—ఎస్!" అంటాడు.

"అల్లా!" అంటే, "జీ!" అంటాడు.

ఎవరినీ ఏమీ ప్రశ్నించడు. ఎవరు ఎక్కడ దిగుతా



అలాంటి వాళ్ళు అతి కొద్ది మంది, ఇన్ని యుగాలలో! నదీతీరాన నౌక ఉంది. కర్ణధారి ఉన్నాడు.

అతడు మత ప్రబోధకుడు కాదు.

వాళ్ళంతా అహమహమికతో తమ తమ మతాల ప్రచారం చేసుకోవటానికి ఎలాంటి అఘాయిత్యాలకైనా వెనుదీయకుండా ఉద్రేకాలతో ఎగిరి పడుతున్నారు. అతడు సంఘసంస్కర్త కాదు. వాళ్ళంతా తమ తమ సిద్ధాంతాల సంఘర్షణలతో సతమతమవుతున్నారు. ఈ కర్ణధారి కేవలం జీవనది మీది వల్లమాలిన మమకారంతో ఇంకా ఇంకా దాని నాదాన్ని

వాలంటే అక్కడ దింపుతాడు. ఏమిస్తే అది తీసుకుంటాడు. సాక్షీభూతుడై వల్లమాలిన మమకారంతో అందరినీ ఒకే విధంగా నావలో ఎక్కించుకుంటాడు.

నావలో అడుగు పెట్టాడు నారదుడు.

"ఎక్కడికి?" అడిగాడు కర్ణధారి.

"నా మహతీ వినాదం వినిపించే చోటికి!"

"మహతీ వినాదమా—అంటే?"

నారదుడు ఆలోచనలో పడ్డాడు. యుగాలు మారుతున్న కొద్దీ వ్యక్తీకరణ మారుతుంది. మాటలు ఎప్పుడూ మనసులో భావాన్ని పరిపూర్ణంగా వ్యక్తీక

రించలేవు. భావాల్తో ఎంతో అద్భుతంగా భావించేది మాటల్లోకి వచ్చేసరికి ఎక్కడో, ఏదో వెలితిగా అనిపిస్తుంది. ఈ యుగంలో మహతి వినాదానికి సమానమయిన, సమర్థమయిన వ్యక్తీకరణ ఎలా ఉంటుందో? 'మహతి' అంటే, అత్యధికంగా ప్రాణించబడేది. జీవిత పరమార్థం. ఏ యుగంలో వచ్చినా అది ఒకటే కానీ. మాటలు మారుతుంటాయి. బహుశః కర్ణధారికి అర్థం కాదు.

"ఈ జీవనది నన్ను పిలుస్తోంది. ఆ పిలుపు ఎక్కడినుంచో నాకు అర్థం కావడం లేదు. తీసికెళ్ళు ప్రయాణం ప్రారంభిస్తే బహుశః గమ్యం నిర్ణయించుకోవచ్చు."

కర్ణధారికి అర్థమయింది. నీళ్ళలో గెడ వేసి పడవ కదిలించాడు. నారదుడు సూచించిన దిశగా చుక్కాని తిప్పుతున్నాడు. కర్ణధారి కేవలం చుక్కాని పట్టేవాడు మాత్రమే! ఏ దిశకు వెళ్ళాలో నిర్ణయించుకోవలసింది ప్రయాణీకులే!

అవతలి తీరం చేరుకుని పడవ దిగాడు నారదుడు. మహతీ వినాదం మరింత స్పష్టంగా వినబడుతోంది. దానిని అనుసరిస్తూ అడుగులు వెయ్యసాగాడు. అపార్ట్‌మెంటల్ బిల్డింగ్స్‌లో రెండో అంతస్థులో 'బి' ఫ్లాట్ లోంచి వినిపిస్తోంది నిశ్శబ్దంగా మహతీ నాదం. మెట్లెక్కి వెళ్ళాడు.

నగానికి కత్తిరించి వదిలేసిన జుట్టు, నిశ్శబ్దంగా చెలరేగే కోరికల్లాగ ముఖం మీద పడుతూండగా— కళ్ళకు అడ్డొచ్చిన ముంగురుల్ని నిర్లక్ష్యంగా తల ఎగరేసి తప్పించుకుంటూ, మెత్తని సోఫాలో కూర్చుండి, ఎదుటి టీపాయ్ మీదకి రెండు కాళ్ళూ జాపి పాప్ మ్యూజిక్ వింటూ, ఆ లయకి అనుగుణంగా పాదాలు కదిలిస్తూ — స్కాచ్ విస్కీ సిప్ చేస్తోంది సురభిళ. గుమ్మం బయట నిలబడ్డ నారదుణ్ణి చూసి ఉలికిపడి, చేతిలో విస్కీ గ్లాసుతోనే లేచి నిలబడింది.

"ఎవరు నువ్వు? పగటివేళ నా ఇంటి కెందుకొచ్చావ్?" అరుస్తున్నట్లు అంది.

అమృతం నిండి, పొంగి పొరలుతున్న శాంతంతో చిరునవ్వుతో అన్నాడు నారదుడు—"ఏం రాకూడదా?"

ఆ చిరునవ్వుకు విభ్రాంతితో చూసింది సురభిళ. అలాంటి చిరునవ్వు ఆమె ఎక్కడా చూడలేదు. ఆమెలో చెలరేగిన ఏదో కసిని, కక్షని, అసంతృప్తిని ఆ చిరునవ్వు అణచి వేస్తున్నట్లుగా ఉంది.

"కూడునో, కూడదో నాకేం తెలుసు? నేను చెడిపోయినదాన్ని. నీకు తెలీదా?"

"చెడిపోవడమంటే ఏమిటో నాకు తెలీదు."

కళ్ళప్పగించి చూసింది సురభిళ.

"నువ్వెవరివి?" కంఠంలో కరుకుదనం తగ్గినా, సాధుత్వం రాలేదు.

"నీ స్నేహం కోరి వచ్చిన వాణ్ణి."

"నా స్నేహం కోరేవాళ్ళు రాత్రిళ్ళు వస్తారు. పగలు కాదు. పో! పో! పగటివేళ అయినా నన్ను సుఖంగా విశ్రాంతి తీసుకోనియ్యి."

"రాత్రి వచ్చేవాళ్ళు నీ స్నేహం కోరి కాదేమో? నీ శరీరం మాత్రం కోరుతున్నారేమో?"

కొన్ని క్షణాలు అతడిని చూస్తూ ఉండిపోయింది. అతడి కళ్ళలో అద్భుతమైన సాత్వికాకర్షణ ఆమెని ఆకట్టుకుంది. అంతలో తెలివి తెచ్చుకున్నట్లు తల విదిలించింది.

"మరి, నువ్వు కోరేది ఏమిటట?"

"చెప్పానుగా ... స్నేహం!"

"అంటే?"

నవ్వాడు అతడు. "నిర్వచించటం కష్టం. నీతో ఉంటాను ప్రస్తుతానికి?"

"కుదరదు. రాత్రి కాగానే, నా కోసం రకరకాల వాళ్ళు వస్తారు."

"నేను అడ్డురాను."

"నిన్ను పోషించలేను!"

"అక్కర్లేదు."

"నాతో ఉండాలంటే మూల్యం చెల్లించుకోవాలి!"

"చెల్లిస్తాను."

"ఎంత ఉంది నీ దగ్గర?"

"ఏమీ లేదు. సంపాదిస్తాను."

అతడి ముఖంలోకి చూసింది. అడిగింది.


"భోజనం చేశావా?"

తన మహతీనాదం ఈ ఇంట్లోంచి ఎందుకు వినిపించిందో తేలిగ్గా అర్థమవుతోంది నారదుడికి. లేదన్నట్లు తల తిప్పాడు.

"లోపలికి రా! ముందు భోజనం చెయ్యి. వంట మనిషి వడ్డిస్తుంది."

ఆ ఇంట్లో అడుగు పెట్టాడు. అతడిని చూస్తూ కావాలని ఒళ్ళు విరుచుకుని ఆవులించింది సురభిళ. అత్యంతాకర్షణీయమైన ఆమె అంగ సౌష్టవం కళ్ళను చెదరగొట్టేలా ఉంది కానీ, నారదుడు అటు చూడటం లేదు. గంధపు చెక్కతో చేసిన పంజరంలో ఉంచిన రామ చిలుకను చూస్తున్నాడు. అస్పష్టంగా గొణుగుతోంది అది.

"అలా తాగకు. నిన్ను నువ్వు హింసించుకోకు ..." ★


నమిలేదానికి యింపైనది

అశోకా

సుగంధ వక్కపొడి

AVAILABLE IN
200 GRAMS • 100 GRAMS
50 GRAMS • 20 GRAMS
Packs and also in minis.

Mfgrs : ASOKA BETELNUT CO. (PVT) LTD.
COIMBATORE - 641 018.


4-4-84 - ఆంధ్రప్రభ - వారపత్రిక